క్లుప్తంగా

వైభవంగా ధ్వజస్తంభ మహోత్సవం



పూజల్లో పాల్గొన్న భక్తులు

గరిడేపల్లి : మండలంలోని ముత్యాలనగర్ గ్రామంలో శ్రీరామాంజనేయస్వామి, గణపతి ఒంటె వాహనం, శిఖరకీర్తి, ధ్వజస్తంభ మహోత్సవాన్ని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, రక్షాబంధన తదితర పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితులు సుబ్రహ్మణ్యశర్మ, రాయప్రోలు శ్రీరామయ్యశర్మ, సాయిశర్మ, రాళ్లబండి రాజశేఖరశర్మ, భద్రయ్యశర్మ, భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ భరోసా సభ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్, తదితరులు

నడిగూడెం : హైదరాబాద్‌లో ఈనెల 7న నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలన పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గడిచిన 9సంవత్సరాలలో ఆయన అన్ని వర్గాల ప్రజలను కేవలం గొర్రెలు, బర్రెలకే పరిమితం చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నేలమర్రి శ్యామ్, నాయకులు మంజుల, శ్రావణ్, సురేష్, గోపాలకృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



వైద్యశిబిరంలో పాల్గొన్న డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్, సర్పంచ్

చిలుకూరు : మండలంలోని నారాయణపురం ఎస్సీకాలనీలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. వారం రోజులుగా ఈ కాలనీవాసులు జ్వరాలతో బాధపడుతుండడంతో మెడికల్ క్యాంప్ నిర్వహించినట్లు డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తమ్మనబోయిన శంకర్, డాక్టర్ నవ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పాడిరైతులకు బోనస్ పంపిణీ



బోనస్ నగదును అందజేస్తున్న విజయ డెయిరీ ఉద్యోగులు

కోదాడరూరల్ : మండల పరిధిలోని కాపుగల్లు, కూచిపుడితండా, అడ్లూరు, తొగర్రాయి గ్రామాల్లో విజయ డెయిరీకి పాలు విక్రయిస్తున్న పాడి రైతులకు సోమవారం బోనస్‌ను అందజేశారు. ఆయా గ్రామాల్లో 125మంది పాడి రైతులకు రూ.100పాలకు గాను రూ.15 చొప్పున బోనస్ కింద అదనంగా రూ.7లక్షలు రైతులకు పంపిణీ చేసినట్లు డెయిరీ సూపర్‌వైజర్ రాంబాబు తెలిపారు. అదే విధంగా 10శాతం వెన్న వచ్చిన పాలకు రూ.80చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పాల కేంద్రాల అధ్యక్షులు యు.అప్పారావు, బాదవత్ బాబురావు, పి.గోపికృష్ణ, యు.వెంకట్రాంరెడ్డి, కిషోర్, పాడిరైతులు తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన



ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

మోతె : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఉర్లుగొండ, తుమ్మగూడెం, నేరడవాయి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ పి.యాదగిరి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రైతులతో మాట్లాడారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా పట్టాలు కప్పి జాగ్రత్తలు పాటించాలన్నారు. లారీల కొరత పరిష్కరించి ధాన్యం కాంటాలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా కల్పించారు. ఆయన వెంట సర్వారం సహకార బ్యాంక్ చైర్మన్ ముప్పాని శ్రీధర్‌రెడ్డి, ఏఆర్ఐ మన్సూరలి, సర్వారం సహకార బ్యాంక్ సీఈఓ ఉపేందర్, రైతులు ఉన్నారు.

వాడవాడలా ఘనంగా కార్మిక దినోత్సవం

హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలు, ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆయా పార్టీల, యూనియన్ల జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆయా పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



హుజూర్‌నగర్‌లో బీఆర్‌టీయూ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



కోదాడ : మే డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడరూరల్ : గుడిబండలో మే డే వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ కవిత తదితరులు



హుజూర్‌నగర్‌లో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి



హుజూర్‌నగర్‌రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న సోమయ్యగౌడ్



మునగాలలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



కోదాడఅర్బన్ : మే డే ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ కార్మికులు



హుజూర్‌నగర్ : ర్యాలీలో పాల్గొన్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు



హుజూర్‌నగర్‌లో ఎర్రజెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



గరిడేపల్లి : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



నడిగూడెంలో పాల్గొన్న శశిధర్‌రెడ్డి, తదితరులు



చిలుకూరులో సీపీఐ జెండావిష్కరణ..



మేళ్లచెరువు : మాట్లాడుతున్న నాయకులు



మఠంపల్లి : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



పాలకవీడు : జెండావిష్కరణలో నాయకులు



నేరేడుచర్లలో బీఆర్ఎస్‌కేవీ జెండా ఆవిష్కరణ..



మోతె : రావిపహాడ్‌లో..

రేషన్‌డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న రేషన్‌డీలర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్డీఓ వెంకారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చింతలపాలెం మండలంలో 4, గరిడేపల్లి మండలంలో 8, హుజూర్‌నగర్ మండలంలో 1, మఠంపల్లి మండలంలో 7, మేళ్లచెరువు మండలంలో 7, నేరేడుచర్ల మండలంలో 2, పాలకవీడు మండలంలో 1 రేషన్‌డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు సంబంధిత మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో సంప్రదించాలని పేర్కొన్నారు.

దుస్తుల పంపిణీ

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త ఎండీ.అఫ్జల్ కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో 20మంది భవన నిర్మాణ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎండి.మౌలానా, మహేష్, ఇర్షాద్, ఇలియాజ్, భవన నిర్మాణ కార్మికులు లక్ష్మయ్య, రాము, గుర్వయ్య, యల్లయ్య, దుర్గారావు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్‌పర్సన్‌కు సన్మానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్‌పర్సన్ దొంతగాని లక్ష్మమ్మను సోమవారం పట్టణంలో వీఆర్‌ఏ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.

నూతన కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్ : ది హుజూర్‌నగర్ మినీ లారీ సంఘం కమిటీని సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా సతీష్, నాగరాజు, అధ్యక్షుడిగా వి.శ్రీను, ఉపాధ్యక్షుడిగా కె.శ్రీను, ప్రధాన కార్యదర్శిగా డి.తరుణ్, కోశాధికారిగా డి.కోట్యా, సహాయ కార్యదర్శులుగా బి.సందీప్, పి.ప్రవీణ్‌తో పాటు మరి కొందరిని సభ్యులుగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

బొడ్రాయికి పూజలు

చిలుకూరు : మండల కేంద్రంలో ఈనెల 7న నూతన బొడ్రాయి, ముత్యాలమ్మ గుడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో సోమవారం పాత బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయాలను దేవాలయాల కమిటీ, గ్రామస్తులు ఆధ్వర్యంలో తొలగించారు. బొడ్రాయి తొలగించిన స్థానంలో నూతన బొడ్రాయిని ప్రతిష్ఠించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని, రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 24వ వార్డులో ఏర్పాటు చేసిన రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న ప్రతిఒక్కరికీ కంటి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో పెట్టిన కంటి వెలుగును అందరూ విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గెల్లి రవి, దొంతగాని శ్రీనివాస్, అమర్‌నాథ్‌రెడ్డి, యడ్ల విజయ్, కౌన్సిలర్లు గుంజ భవానీ, రాంగోపి, గంగరాజు, శంభయ్య, కంటివైద్యులు సుష్మ, మల్లిక, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.




హుజూర్‌నగర్ : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

నడిగూడెం : కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎకలాస్‌ఖాన్‌పేటలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని గ్రామస్తులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.యర్రయ్య, డాక్టర్ అనిత, సర్పంచ్ దొడ్డి మానస, ఉపసర్పంచ్ దేవబత్తిని రమేష్‌ప్రసాద్, ఏఎస్ఎం జ్యోతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పాలకవీడు : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రావిపహాడ్ సర్పంచ్ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రావిపహాడ్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంధత్వ నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరంలో కంటి పరీక్షల అనంతరం ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రాంప్రసాద్, నాగిణి, పంచాయతీ కార్యదర్శి సైదులు, ఏఎస్ఎం రేణుక తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : పేదల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కీతవారిగూడెంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, పీహెచ్‌సీ డాక్టర్ నరేష్, స్థానిక సర్పంచ్ కీత జ్యోతిరామారావు, గ్రామ కార్యదర్శి పెండెం ధనమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీడమర్తి అంజి, నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, సైదా హుస్సేన్, ఆనంద్, నాగరాజు, రాంబాబు, సంజయ్, బక్కయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



నడిగూడెం : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి



గరిడేపల్లి : కీతవారిగూడెంలో కంటి వెలుగును పరిశీలిస్తున్న ఎంపీపీ పెండెం సుజాత

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కోదాడరూరల్ : మండల పరిధిలోని తమ్మరబండ పాలెం ఉన్నత పాఠశాలలో 2005–06 విద్యాసంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సోమవారం పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. 17సంవత్సరాల తర్వాత ఒక్కచోట కలుసుకున్న బాల్యమిత్రులు ఒకరికొకరు యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు వెంకటనారాయణ, సైదులు, నాగమణి, రామకృష్ణ, జీవిత, ఉపాధ్యాయులు ఉన్నారు.



సమ్మేళనంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

సమస్యలు పరిష్కరించాలి



సభకు తరలివెళ్తున్న రేషన్‌డీలర్లు

మునగాల : రేషన్‌డీలర్ల సమస్యలను పరిష్కరించి, నెలకు రూ.30వేల గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ రేషన్‌డీలర్ల సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షుడు కనమర్లపూడి శ్రీనివాసరావు కోరారు. సోమవారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలో జరిగే ఉమ్మడి జిల్లా రేషన్ డీలర్ల బహిరంగ సభకు మండల నుంచి వెళ్తూ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నుద్దేశించి శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్రంలో 17,200మంది రేషన్‌డీలర్లు ఉన్నారని వారు చాలీచాలని కమీషన్లతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రేషన్‌డీలర్ల సంఘం ప్రధాన కార్యదర్శి గొల్లపూడి శ్రీనివాస్, అశోక్‌కుమార్, శివరామ్, పూర్ణచందర్‌రావు, రమేష్, రామేశ్వరి పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని కార్యదర్శుల నిరసన

చిలుకూరు : రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం నాల్గవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు అశోక్‌వర్మ, సారిక, గ్రామ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రామారావు, శోభన్‌బాబు, కార్తిక్, కవిత, నవీన్, అవినాష్‌రెడ్డి, అంజయ్య, ప్రవళిక, సౌమ్య, అంకాక్ష తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. ఈ సమ్మెలో భాగంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అదే విధంగా సమ్మెకు సీనియర్ కార్యదర్శులు మద్దతు పలికారు. కార్యక్రమంలో పలువురు జూనియర్, సీనియర్ కార్యదర్శులు తదితరులున్నారు.

జేపీఎస్‌ల సమ్మెకు మద్దతు

పాలకవీడు : తమను రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు శూన్యపహాడ్ సర్పంచ్ రమావత్ భీక్కి మద్దతు పలికారు. సోమవారం ఆమె సమ్మె వద్దకు చేరుకుని వారితో మాట్లాడారు. అనంతరం వారికి స్వయంగా భోజనాలు వడ్డించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ధనావత్ కవిత, ఊద్యానాయ్, వార్డుసభ్యులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జేపీఎస్‌లు చేపట్టిన శాంతియుత నిరసన దీక్ష సోమవారంతో నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. సమ్మెలో జేపీఎస్‌లు బొమ్మగాని నరేష్, మేకల శేఖర్, ఐతగాని నాగమణి, ఇందిర, రేణుక, సుస్మిత, సునీత, కపిల్ పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో కళ్లకు గంతలతో జేపీఎస్‌ల నిరసన



చిలుకూరులో కళ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేస్తున్న కార్యదర్శులు

మునగాల : తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం నాల్గవ రోజుకు చేరింది. ఈ సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. సమ్మెలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, వీరారెడ్డి, పలువురు గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం 4వరోజుకు చేరింది. ఈ సమ్మెకు కాంగ్రెస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు సమ్మె వద్దకు చేరుకుని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సుజాతాసక్రునాయక్, విజయాబాలానాయక్, బచ్చలకూరి అఖిలాబాబు, కోళ్లపూడి వెంకయ్య, బానోతు నాగునాయక్, మాజీ సర్పంచ్‌లు స్రవంతీకిశోర్‌రెడ్డి, గురవయ్య, రామిరెడ్డి, ఎల్లారెడ్డి, కార్యదర్శులు ఉన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినూత్న నిరసన చేపట్టారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని, ప్లకార్డులతో నిరసన తెలిపారు. వారికి సీపీఐ నాయకులు ఉస్తేల సృజన, ఉస్తేల నారాయణరెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మహ్మద్ రఫీ, జేపీఎస్‌లు రమాదేవి, అనిత, రవి, కిషన్ పాల్గొన్నారు.

కోదాడరూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని టీపీటీఎఫ్ ఉపాధ్యాయ యూనియన్ రాష్ట్ర కౌన్సిలర్ రాపర్తి రామనర్సయ్య, మండల అధ్యక్షుడు బడుగుల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నాలుగు రోజులుగా కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు సోమవారం టీపీటీఎఫ్ సంఘం తరపున మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారితో చర్చలు జరిపి సీఎం కేసీఆర్ ఇచ్చినమాటను నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, ప్రభాకర్, బాలరాజు, నాగలక్ష్మి, కావ్య, కవిత కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని జిల్లా జడ్జికి వినతి

కోదాడఅర్బన్ : కోదాడ కోర్టులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జిగా నియమితులైన రాజగోపాల్‌ను కోదాడ బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కోరారు. జిల్లా ప్రిన్సిపల్ జడ్జిగా నియమితులైన రాజగోపాల్‌ను కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిన నాగార్జున, కార్యదర్శి సాధు శరత్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేటలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోదాడ కోర్టులో నెలకొన్న సమస్యలను వారు జడ్జికి వివరించారు. దీనిపై స్పందించిన జిల్లా జడ్జి సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జడ్జిని కలిసిన వారిలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస నాయుడు, లైబ్రరీ కార్యదర్శి జానీపాషా, కార్యవర్గ సభ్యులు శ్రీధర్, నాగరాజు, హేమలత ఉన్నారు.



జడ్జి రాజ్‌గోపాల్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సభ్యులు

విద్యుదాఘాతంతో ఆవు మృతి

మునగాల : విద్యుదాఘాతానికి గురై ఓ ఆవు మృతి చెందింది. ఈ సంఘటన మండల పరిధిలోని వెంకట్రాంపురంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన దొంగరి చంద్రయ్య ఆవు గ్రామశివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఏర్పాటు చేసిన దిమ్మెకు ఎర్త్ రావడంతో దిమ్మెను తాకిన ఆవుకు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు యజమాని చంద్రయ్య తెలిపారు. ఆవు విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని, విద్యుత్ శాఖ నుంచి తనకు నష్టపరిహారం ఇప్పించాలని వాపోయాడు.

గుడిమల్కాపురంలో రెండు గేదెలు..

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతి చెందాయి. ఈ సంఘటన చింతలపాలెం మండలంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడిమల్కాపురం గ్రామానికి చెందిన సరిమళ్ల శివలింగారెడ్డి, వెన్న అంజిరెడ్డికి చెందిన రెండు పాడి గేదెలు ఉదయం పొలానికి మేతకు వెళ్లాయి. పొలంలో తెగిపడి ఉన్న విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. ఒక్కో గేదె విలువ సుమారు రూ.60వేలకు పైగా ఉంటుందని బాధితులు వాపోయారు.

ఆర్థికసాయం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని 24వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాలమ్మ కుటుంబానికి సోమవారం మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రూ.5వేలు, కౌన్సిలర్ వీరయ్య రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు.

వీఓఏల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : వీఓఏల సమస్యలు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వీఓఏల సంఘం నాయకులు సోమవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా వీఓఏలు మాట్లాడుతూ.. 17ఏళ్లుగా క్షేత్రస్థాయిలో పేద, నిరుపేదల మహిళల పక్షాన పనిచేస్తున్నామని, తమకు అత్యంత తక్కువ గౌరవ వేతనాలు ఇస్తున్నారని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వీఓఏల విషయమై సీఎం కేసీఆర్‌తో మాట్లాడానని గౌరవ వేతనం పెంపు ప్రభుత్వ దృష్టిలో ఉందని త్వరలోనే తీపి కబురు అందుతుందని తెలిపారు. ఇటీవల మృతి చెందిన గరిడేపల్లి మండలం కొత్తగూడెం వీఓఏ సతీష్ భార్యకు వీఓఏగా అవకాశాన్ని కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వీఓఏలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి